# ★ తాత్త్విక సమరం ★

రచన: రావూరి భరద్వాజ

"ఎందుకు ఈ పుస్తకం రాయటం నువ్వు? ఏం సాధించావు ఇదిరాసి?" అన్నారు వొకరు 'కొత్తచిగుళ్లు' చదివి ఇటీవల.

"అదిఏమీ సాధించదా? వృత్తి ప్రయోజన రహితమేనా అది" అన్నాను

"ఓ! సాధించకేం... గొప్పదాన్నే సాధిస్తుంది అని వెక్కిరించి ఎగతాళిగా గంభీరం కంఠంలోకి పిలుచుకొని "పవిత్రమైన ప్రణయబీజాలు పుట్టవలసిన యువకుల మనస్సులో కామం రగిలించి నీవాళ్ళను మురికి పట్టిస్తున్నావు. వయసువాళ్లు పాడవుతారు, పురుషుడు స్త్రీ ఎవరన్నా కానీ" అని యెదుపుతో నన్ను చూసి ఆంధ్రదేశ వయసువాళ్ళ భవిష్యత్తుకు గొప్పగాదిగులుపడ్డాడు.

నవ్వాను గర్వంగా అయనమీద నేను కోరుతున్నదదే నాకధలు సాధించదలచిన ప్రయోజనం అదే! నన్ను తిడుతూనే నారచనలు నిష్ప్రయోజనమనిపత్రికలురిపూ్య యిస్తోనే అవి పాఠకులను నాఆశయాలను మెదళ్లోకియెక్కిస్తున్నా యంటున్నారు శృంగారానికి ప్రేమకూ అసలునిజమైన నిర్వచనాలేమిటో, ఆజీవితం యెట్లా వుంటుందో చెబుతున్నాను కథల్లో ఇప్పుడు తాముజీవిస్తున్న జీవనంలో ఇవి అపురూపంగా వుంటున్నాయిగనక వాటినీడల వాసనైనా తగలదుగనక దొంగప్రేమకు మురికి శృంగారానికీ అలవాటుపడి మామూలై కొత్తకనిపిస్తేనూతనఅర్థాలు, రూపాలు! గట్టిగా మనస్సుల్లో పలికితేచెదిపోతారని. పోతున్నామని వాదన.

"అయితే యెట్లావుండాలి కవిత్వం? ఏం సాధించాలి? యెవరికి?" అంటున్నాను.

"లోకంలో తినటిండీ కట్టగుడ్డా వుండవిల్లూ లేక అసంఖ్యాకులు అవస్థలు పడుతున్నారు. స్వార్థం పెరిగిపోతుంది 'నా' అనటంతప్ప మన అనేదిలేదు"

"సరే దీనికంతా నాకధలు కారణంఅంటావా"

"నువ్వు కాకపోవచ్చు పదమెక్కిన వాళ్ళకు అవసరం నీకధలు! గొప్పగా రాస్తావు? మంచి పదును నీకలానికి, ప్రజల్ని గురించిరాయి! ప్రజల కోసం రాయి ప్రజలబాధల్ని రాయి ప్రజల, ప్రజల!

ఇవన్నీ ఎవరికి నేనురాయటం?" అన్నాను, నాకధలు చదువుతోంది యెవరోననే అనుమానంతో

అతను నామాట వినిపించుకొనే ధోరణిలేదు. ఆవేశం నోటివెంటనురుగులు తెప్పిస్తూ "లోకంలో స్వార్థం పెరిగిపోయింది, పోతోంది యింకా యింకా...అబ్బా లేవండి! మీరు మీలాంటివారు కలాలు పైకెత్తియ్యండి. స్వార్థం స్వార్థం అది దాన్ని అరికట్టండి" అని నాచెయ్యి పట్టుకొని వూపాడుగట్టిగా నేను కదిలేట్టు భయంలో.

తరవాత తెలిసింది గొప్ప రాచకీయవేత్త ఈ వూళ్లో ఆయనవి. ఈమిత్రుడేకాడు. చాలామంది వేదాంతులు భక్తులు నాయకులు ప్రొఫెసర్లు రకరకాల రాజకీయ సంస్థలవారు ఈనాడు ఇదేమాట అంటున్నారు. పత్రికల్లో రేడియోల్లో బళ్ళల్లో బాధల్లో స్వార్థం పోవాలని అందుకై ప్రతివాడూ పూనుకోవాలని.

తియ్యటిధోరణి అందాల మాటలు తెరలు తొలగించి లోతుకు వెదికితే తెలుస్తుంది సమాధానం-

పోతుందా? స్వార్థం మనిషిలోంచి పీరంతా కోరుకుంటున్నట్లు స్వార్థం మనిషిలోంచి పోయిన క్షణంనుండీ ఇంక బతకడం అనవసరం బొత్తిగా ఏం పోవాలంటున్నారు వీళ్లు? ఎన్నో యుగాలనుండి జీవనంతో మిళితమై ఇవ్వాడు లక్షల సంవత్సరాలనాడు ప్రాణికి ఈ భావం కలిగివుండే దీనికోసం కృషిచేసి జయం పొందివున్నట్లయితే ఇవ్వాళ నువ్వూ నేనూ యేం బ్రాండ హైడ్రోజన్ బాంబు మనకేకలూ యేపీ ఏ కొంచం మిగలవు. మనం వూహించని ఏదో తమాషా విశ్వంతప్ప ఒక ప్రాణినుండి మరొక ప్రాణి ఒక వస్తువునుండి మరొక వస్తువు ఆశిస్తున్నదీ పొందుతున్నదీ స్వార్థమే! తనమనుగడకోసం సముద్రం క్రిందున పుటినజీవం చుట్టూ వున్నవాటిని నాశనం చెయ్యకపోతే మనమెక్కడ వుండేవాళ్ళమో ఆలోచించరు అదిమ మానవుడు మృగదశనుండి సెల్‌విజన్ లోకి వొచ్చాడు స్వార్థంవల్ల. తనకూ తనభార్యకు బిడ్డకు ఇంకొకకో సుఖంకోసం ప్రకృతో యుద్ధంచేసి గెలవకపోతే నేనులేను—నువ్వూ ఆకోతిలో పనిచేసింది స్వార్థం తనకోసం

అన్నిటికీ విలువలు, అర్థాలు మారినాయి. ఒకమాటకు పూర్వం అర్థం వేరు, ఈనాడు అర్థంవేరు, స్వభావాలతోటీ, ప్రవృత్తులతోటీ అన్నీ మారతాయి.

"ఈ ప్రపంచం అశాశ్వతం, శూన్యంలోంచి పుట్టింది, శూన్యంలోకేపోతుంది. కాక దీని జన్మకు కారణం ఏదో, ఎవరో, ఏమిటావున్నదని నమ్ముతావా. పోనీ అందులోకే తిరిగి వెడతావు. మబ్బుల్లో నీరు, వర్షమై, నదులగుండా పారి, సముద్రంచేరి, ఎండకు ఆవిరై, మళ్లీ మబ్బుఅవుతుంది." మళ్లీ వర్షమై ...మళ్లీ నదులుగామారి ...ఇంతే! ఇదో చక్రం. ఈ క్షణాన ఈ అందాలు, కోర్కెలు, ఉద్రేకాలు. కేకలు, శాపీనం వుంటాయి. రేపు ఏమీ వుండవు నీతో ప్రాణంవుంటేనే, ఏదైనా నీకు అవసరం కావలసిందనీ, నువు చచ్చిపోయినవాడు, ఏం యీప్రపంచం లేకపోతే, ఇదంతా యామవుతుందో తెలీదు. కనక... అంటూ లోకంమీద, డబ్బుమీద, స్త్రీలమీద, సుఖాల మీద విపరీతమయిన వాంఛారాహిత్యం ప్రకటించే వాడికి వాంఛవుంది. అన్నిటినీ అందరినీ వొదులుకోమని, ఎవరికీ తెలియంది, వున్నదనే నమ్మకం గట్టిగాలేనిది, వున్నదనుకొని, నిన్ను నువ్వు నమ్మించుకొని బలవంతాన, బ్రతుకమని బోధించే వాడితో వాంఛా రాహిత్యం వుండటం అబద్ధం. అట్లా మనల్ని బతకమని బోధించటమే అతని వాంఛ. కాదా? ఏం? మనమేమయితే తనకేం?

మీరంతా అజ్ఞానంలోవుండి సాలెగూడులో ఈగల్లాగు బతుకుతున్నారు అంటారు.

"అయితేనీకేం?"

"హృదయంగలవాడు వూరుకోలేడు" మీరు ఈ భౌతిక వాంఛలు చంపుకొని, ఈ మూడు రోజుల ముచ్చటకు వెల్లకిలపడక, పరబ్రంహ స్వరూపాన్ని కొలవండి"

"ఎందుకు? ఏం వొస్తుంది?"

"ముక్తి ఆత్మానందం" అంటారు వేదాంతులు.

"ఈ అన్ని వాంఛలూ చంపుకోవటం మరొక వాంఛకోసం కళ్ళకు కవిపిస్తూ, అనుభవిస్తూ వున్నవాటిని వొదులుకొని, ఎక్కడోవున్నదనుకొన్న దాని కోసం ప్రయత్నం కోర్కె చంపుకోవటం. ఎందుకంటే. వీటికంటె. విలవగలిగినవీ- గొప్పవీ అయిన ఆనందాలు మరొకవాటి కోసం- అంతే స్వార్థ్యం మరేమీకాదు కోర్కెవుండటం, కలగటం- అన్నికోర్కెలూ చంపుకోమని చెప్పే వేదాంతి, ఆత్మానంధం ముక్తి; అనేవాటిని పొందాల నీ కోర్కెయు, అందర్నీ పొందమని చెబుతున్నాడు. ఇది స్వార్థం కాదనటం ఎట్లాగో తెలియకుండావుంది.

ఒక కవి కవిత్వం వ్రాశాడు. కూటికిమాడు తూనే భాషకు గొప్పమేలు చేశాడు. అన్నిటికీ మూలం వాడి. అయితే యిందులో స్వార్థం లేక పోలేదు. భాష యేమయితే తనకేం, కోకిలకు మామిడాకులు, చిలక్కి దానిమ్మకాయ లేకపోతే, మాత్రమేం? తన వ్యక్తియమో- సమిష్టికో, ఓ ప్రయోజనం వుంటుంది. నువ్వు చేసే పనివల్ల నీకో నీ భార్యకో నీ వాళ్ళకో నీ జాతికో నీ దేశానికో ఒక మేలు జరుగుతుందని నువ్వు అను కోకపోతే ఆ పని నువ్వు యెంత ప్రయత్నించి యెప్పటికీ చెయ్యలేవు. మేలువొద్దు అపాయం, కీడు నాశనం అయినా వొస్తుందనే విశ్వాసం నీకు లేక పోతే యెందుకు చేస్తావు నువ్వు? తన సిద్ధాంతాలవల్ల ఇండియా బాగు పడుతుందనే గ్యారంటీ గాంధీ గారికి లేకపోతే ఆయన ఆ పని చెయ్యడు. తన పథకంవల్ల జర్మనీ జాతిని ఉద్ధరిద్దామనే కోర్కె లేకపోతే హిట్లరు అంత పెద్దయుద్ధం ప్రారంభించడు. ఒక పెట్టుబడిదారుడు తన కోసం పాటుబడితే ఒక నాయకుడు తనవాళ్ళ కోసం పాటుబడుతాడు. అక్కడా ఇక్కడా వున్నది ఒకే ప్రవృత్తి. అక్కడ కేవలం తన కోసం —ఇక్కడ తనవాళ్ళకోసం అంతేభేదం.

కొన్ని స్వార్థాలు వ్యక్తికి సంబంధించి వుండొచ్చు. మరికొన్ని సమిష్టికి సంబంధించి వుండొచ్చు. ఒకడి స్వార్థంవల్ల—తనే బాగు పడితే మరొకడి స్వార్థం వల్ల దేశం బాగుపడుతుంది. నాశనంకూడా ఇంతే జరుగుతుంది. రాజకీయాలు, కవిత్వం, ప్రేమ, సైన్సు, యుద్ధాలు వైద్యం అన్నీ అన్నీ స్వార్థకార్యాలే. నీకు కించిత్తయినా ఆనందంలేనిది నువ్వేమీ చెయ్యవు.

"లాఠీ దెబ్బలు తుపాకీపోట్లు జైళ్ళుదరులు .. ఇవన్నీనాకేం ఆనందం? ఒక్కలాఠీగూటింపు తిను: ఆనందం తెలుస్తుందినీకు?" అంటాడు ఈ నాడు వామపక్షరాజకీయవాది.

"ఇవన్నీ అనుభవించటంవల్ల నువ్వు కావా లనుకొంటున్న స్వర్గమేదో వస్తుందని నమ్మకం. అదిగూడా లేకుండా నువ్వు వీటిని భరిస్తావా?"

"నా సొంతానికి కాదు. అందరికోసం"

"అందరి సుఖంలోనే, నీ సుఖంగూడా వున్న దని నువ్వు నమ్మావు. అందుకే అందరి కోసం ఇవన్నీ పోట్లాడుతున్నావు. అంటే అందరిలోనూ వొకడివైన నీకోసం నువ్వు చేస్తున్నా వన్నమాట. ఇందులో 'నీ' లేకుండాపోయిందా? అంటాను.

"నాది"—నాకోసం— నావాళ్ళకోసం— నా దేశంకోసం—నాజాతికోసం,—ఇంతే మనుష్య ప్రయత్నమంతా ఎంత వెదికినా, తోడేసినా, మరొకటి కనబడదు: ఈ 'నా' తప్ప— పోదు మనసులోంచి ఇది.

ఈ 'నా' అహం అన్నది. అనేకవిధ స్వార్థానికి పునాదులు. ఇవి మనిషి లోంచి పోయిన తరువాత ఇంక మనిషే లేడు. అభ్యుదయమూ, మన కలల సామ్రాజ్యమూ సుఖాలూ, ఏవీ వుండవు. జీవితోద్రేకమే ఇగిరిపోయి, చప్పదనం మిగులుతుంది.

ఇట్లానే ఓసారి శార్వరి తో అన్నాను.

"అమెరికా ప్రళయ బాంబులతో ప్రపంచాన్ని బెదరిస్తున్నది. ప్రపంచ ప్రజల ప్రాణాలు తన గుప్పిట్లో ఇరికించుకుని ఆటలాడాలని దాని అభిప్రాయం. తనకున్నది తనకుచాలు విడంగా — మరి అపారమైన ఆశతో ప్రపంచనాశనానికే తయారవుతున్నది. మీరు సమర్థిస్తారా వీన్ని" అన్నారు శార్వరి గారు.

"వొప్పుకోను నేను ఒకమనిషి మరొక మనిషిని కొంచెంగా (ప్రెస్) చెయ్యటమే నాకు విరుద్ధం. మంత్రాలూ ఆచారాలు సంఘమూ కలిసి సర్వహక్కులూ యిచ్చినభార్యను ఒకభర్త ఏ చిన్న సందర్భంలోనూ ఆమెను బలవంతం చేస్తే సహించలేను. ఒకదేశం మొత్తం ప్రపంచాన్నే నాశనం చేస్తానంటుంటే యెట్లా అంగీకరిస్తాను"

"మరి అమెరికాలోని ఆ విపరీతస్వార్థం పోవాలని అంటే .."

నాకు కోపంలేదు. అయితే ఈస్వార్థం అన్ని దేశాలకూ అందరి మనుష్యుల్లోనూ వున్నదం

కాను. అమెరికా బలం ఇండియాకంటే ఇదీ అంతే అవుతుందేమో? [illegible]మీద దాడి జరిగింది. అతనికంటే మనకు యెక్కువబలం వుందని: నిజాంకంటే బ్రిటిషువాళ్ల ప్రజలను ఎక్కువ బాధపెట్టారు నెహ్రూగారు ఇంగ్లండుమీద దండెత్తరేం? ఈనాడు స్వతంత్రం వొచ్చిందనుకొంటున్నారుగా? అన్నాను. పాపం శార్వరి గారికి ఈవాదం యిష్టంలేదు.

"అట్లతలకి మోకాలికి" అంటున్నారు వారు

"ఎవడో అంతస్థుల మేడలో కార్లో డబ్బులో పిల్లల్లో సుఖిస్తున్నాడని వాడిస్వార్థం వాడికి దప్పు కూటికి గుడ్డకు లేనివాళ్ళను చూడదంటాడు అవన్నీ అందరూ అనుభవించటానికి అవకాశాలు రావాలంటారు?"

మరివొద్దా? మీరింత స్వార్థ.

యెవరిలోనో వున్న దుర్గుణం పోవాలని అంటున్నప్పుడు ఆదే దుర్గుణం నీలోవున్నది నువ్వు పోగొట్టకో. వాడెవనో యెవరికీ చిక్కకుండా కార్లు డబ్బు మేడలు గొప్పతిండి అనుభవిస్తున్నాడు. చట్టూ అందరికీ చిక్కకుండా ఇంకొకడు స్త్రీని దాచుకొంటున్నాడు చుట్టు ఎవరికీ చిక్కకుండా నువ్వు డబ్బుమాత్రమే అందరికీ సమానంగా పంచమంటావు నేను అన్నిసుఖాలు అందరికీ పంచమంటున్నాను. నీకుఅందరు వాడు డబ్బు, తిండి, కార్లు అనుభవిస్తుంటే ఎవరికీ చిక్కనేకుండా నువ్వో స్త్రీని దాస్తున్నావు. అది స్వార్థమయి ఇదికాకుండా పోతుందా? అన్నాను శార్వరితో.

అన్నీ స్వార్థాలూ—అన్నీ దాచుకోవటాలే. ఒక కోటీశ్వరుడు తనకోట్లరాసుల్ని దాచుకొంటే ఇంకొకడు అంతకంటె విలువయిన స్త్రీలను దాచుకొంటున్నాడు. అక్కడా ఇక్కడా పనిచేస్తున్నది ఒక్కటే గుణం. స్వార్థం ఈనాడు అందరూ దాన్ని గర్హిస్తున్నారు ధనవంతుల్ని చూసి తమలోకి తాముచూసుకుంటే యెన్నెన్ని స్వార్థాలు పేరుకొని వున్నాయో తెలుస్తుంది వీళ్ళకు. పరిమాణంలోనే వున్న భేద మంతామా ఈ పరిమాణ భేదమే విశ్వంలో ఇన్ని భేదాలను కలిగిస్తోంది ఈనాడూ, ఇక ముందుగూడా.

★

ఉబ్బసపు రోగము వకు



శాస్త్రయుక్తమైన చికిత్స

ఉబ్బసపురోగము చిటికలతోనూ మంత్రములతోనూ తదితర విధములైన ఔషధములతోనూ అప్పటికప్పుడు తగ్గినట్లు కనిపించినా ఈ మందులవలన అది దీర్ఘరోగముగామారుట తప్ప ఏమియు లాభము లేదు.

పురోహిత శ్వాసహరి అనేక సంవత్సరములుగా వైద్య శాస్త్రమునకు తెలిసినదే ఉబ్బసమునకు సరియైన శాస్త్రయుక్తమైన మందు యిదే అని అందరికీ తెలిసినదే చక్కగా జీర్ణం అవుతుంది. క్రమ క్రమంగా ఆరోగ్యం చేకూరుతుంది. ఊపిరితిత్తులు బలపడుతవి. ఉబ్బసం శాశ్వతంగ నివారణ మగును మంచి కెమిస్టు లందరివద్ద 3.బా 6 బా.12 బా ల సీసాలలో రు 3/8 రు 6/- 10/- లకు దొరకును లేదా డాక్టర్

పురోహిత్ ఫార్మసీ
కొల్హాపూర్. యస్ యమ్
సి. గారికి వ్రాయుము



పురోహిత శ్వాసహరి

మద్రాసు స్టాకిస్టులు అప్పా అండ్ కో, జె బః భాయ్ అండ్ కో. దాదా అండ్ కో.
రాజమండ్రి. ఈశ్వర్ దాస్ అండ్ కో. బెజవాడ. బెజవాడ మెడికల్ స్టోర్సు విశాఖపట్టణము వైజాగ్ మెడికల్ స్టోర్సు సికింద్రాబాదు ఫ్రండలిక్ అండ్ కో, సుల్తాన్ వీధి, నెల్లూరు; సి.ఆర్. గోపాల్ బ్రదర్సు, ట్రంకురోడ్, ఒంగోలు, ధన్వంతరి మెడికల్ స్టోర్సు, గుంటూరు మెడికల్ అండ్ ఆప్టికల్ ఎంపోరియం, గుడివాడ. గుడివాడ మెడికల్ స్టోర్సు, ఏలూరు. రావ్ మెడికల్ స్టోర్సు, కాకినాడ లక్ష్మీనారాయణ అండ్ కో, మచిలీపట్టణం; మచిలీపట్టణము మెడికల్ స్టోర్సు.